క్లుప్తంగా

అకాల వర్షంతో ఉపశమనం

రోలుగుంట: మండలంలో పలు గ్రామాల్లో శని వారం కురిసిన అకాల వర్షానికి వాతావరణం చల్లబడి ప్రజలు ఉపశమనం పొందారు. ఐదు రోజులుగా భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఎండల తీవ్రత పెరుగుతోంది. దీంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వడగాడ్పులకు ప్రజలు హడలిపో యారు. ఈ క్రమంలో సాయంత్రం 3:30 గం టల తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్ల బడి మోస్తరు వర్షం పడింది. ఎండల నుంచి ఉపశమనం పొందారు. ఈ వర్షం కె.నాయుడు పాలెం, కొండపాలెం, వెలంకాయలపాలెం తదితర గ్రామాల్లో వర్షం పడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

31 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు



వేతనదారులతో మాట్లాడుతున్న ఏపీవో అప్పలరాజు

కె.కోటపాడు: మండలంలో 31 గ్రామ పం చాయతీల్లో ప్రస్తుతం ఉపాధి పనులు చేస్తు న్నట్లు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు తెలిపారు. ఆర్లి, కె.సంతపాలెం, కె.కోటపాడు గ్రామాల్లో ఉపాధి పనులను శని వారం ఆయన పరిశీలించారు. వేసవి దృష్ట్యా పని ప్రాంతాల వద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఫీల్డ్ అసిస్టెంట్లను ఇప్పటికే ఆదేశించామన్నారు. 2024–25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ఈ నెలలో లక్ష పని దినాలను లక్ష్యం పెట్టుకోగా, లక్షా 20 వేలు కలి ్పంచామన్నారు. వేతనదారులకు గరిష్టంగా రూ.300ల రోజువారీ వేతనం అందేలా పను లను కల్పిస్తున్నామని తెలిపారు. పని ప్రాం తాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. ఉదయం 5 నుంచి 10.30 గం టల వరకూ పనులు చేపట్టడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చునని సూచిం చారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ సేవలో దర్శకుడు నక్కిన



కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని, కమిటీ సభ్యులకు నిత్యవసర సరకులు అంద జేస్తున్న సినీ దర్శకుడు నక్కిన త్రినాథ్

అనకాపల్లి: స్థానిక గవరపాలెం శతకంపట్టు కనకదుర్గామ్మవారిని ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు, లక్ష్మీ గణపతి హోమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రశాంతమైన వాతావరణలో సార్వ త్రిక ఎన్నికలు జరగాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నిత్యావసర సరకులను త్రినాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, వ్యవస్థాపకుడు పి.వి.రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు కొనుగోలు చేస్తాం



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకట రమణ

అచ్యుతాపురం: పాఠకుల కోరిక మేరకు గ్రం థాలయాలకు కొత్త పుస్తకాలు కొనుగోలు చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.వెంకట రమణ తెలిపారు. స్థానిక గ్రంథాల యాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఏపీఐ ఐసీ జోనల్ కార్యాలయం నుంచి రావాల్సిన సెస్‌ను చెల్లించాలని సంబంధింత అధికారు లను కోరారు.గ్రంథాలయ నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రంథాలయా ధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహప్రతిష్ఠాపన

మునగపాక: నారాయుడుపాలెంలో నూతనం గా నిర్మించిన సీతారామస్వామి ఆలయంలో ఆదివారం విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు ఘనం గా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలి పారు.

జగన్ చెప్పారంటే.. చేస్తారంతే!



- ఎన్నికల మేనిఫెస్టోపై హర్షం
- అన్ని వర్గాలకు మేలని అభిప్రాయం
- చంద్రబాబువి దగా హామీలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. 'ఆయన ఏదైనా చెబితే తప్పకుండా చేస్తారు. చేయలేకపోతే చెప్పరు. చంద్రబాబు మాదిరిగా దగాకోరు హామీలు ఇవ్వరు. డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేయకుండా మోసం చేసిన చంద్రబాబుపై మాకు నమ్మకం లేదు. జగన్‌బాబు అలా కాదు. గత ఎన్నికల హామీలు తూచా తప్పకుండా అమలు చేశారు. తాజా మేనిఫెస్టోపై నమ్మకం ఉంది' అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. – నెట్‌వర్క్ సాక్షి

రైతు భరోసా పెంపుతో ఆనందం



రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. వ్యవ సాయ పెట్టుబడులకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయడం వల్ల మాలాంటి చిన్న రైతు లకు ఎంతో మేలు జరుగుతుంది. పెరుగుతున్న పెట్టుబడులతో పెంచిన మొత్తంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఉండవు. మరోసారి రైతు పక్షపాతి అని నిరూపించారు. వైఎస్సార్ మేనిఫెస్టో బాగుంది.

– జిర్రిపోతుల రామారావు, రైతు, దిబ్బిడి, బుచ్చెయ్యపేట మండలం

నా బిడ్డ చదువుకు భరోసా



అమ్మఒడి పథకం ద్వారా జగనన్న ఎంతోమంది పేద బిడ్డల విద్యకు చేయూతనం దించాడు. గత సారి రూ.15 వేలు ఇస్తానన్నాడు. అలాగే ఇచ్చాడు. మరలా ఈ దఫా ఆ సొమ్మును రూ.17 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టే చేయగలిగేదే చెప్పాడు. నా బిడ్డ ఇప్పుడు ఆరో తరగ తిలో చేరనున్నాడు. అమ్మఒడి పథకం ద్వారా ఉన్నత పాఠశాల విద్యాభ్యాసానికి ఢోకా లేదన్న ధీమా వచ్చింది. మళ్లీ జగనే సీఎం కావాలి.

– వి.సువర్ణ సౌజన్య, వి.ఆర్.ఆర్.పేట, చోడవరం మండలం

ఇకపైనా ఆదుకుంటాడు



జగనన్న ఇస్తున్న రైతు భరోసా పథకం ఆదుకుం టోంది. వ్యవసాయ పెట్టు బడులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.16 వేలకు పెంచుతానన్నాడు. రైతులకు వేన్నీ ళ్లకు చన్నీళ్లు లాగా కొంత మేర ఉపకరిస్తుంది. చేయ గలిగిందే చేస్తానని చెప్పడం జగన్ తీరు. రైతులను ఆయన ఏనాడూ మభ్యపెట్టలేదు. సున్నావడ్డీ, పం టనష్ట పరిహారం ఎప్పటికప్పుడు చెల్లించి ఆదుకు న్నాడు. ఇకపైనా ఆదుకుంటాడని నమ్మకం. మాకు జగనే మళ్లీ రావాలని ఉంది.

– బొడ్డేడ మహలక్ష్మినాయుడు, అడ్డూరు, చోడవరం

మహిళలకు మేలు చేసే మేనిఫెస్టో



సీఎం జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో బాగుంది. ముఖ్యంగా మహిళల ఆర్థిక పురోభివృద్ధి కోసం రూ.లక్ష వరకు ఉన్న సున్నా వడ్డీని రూ.మూడు లక్షలకు పెం చారు. ఈ మొత్తం బ్యాంకు రుణంతో పలు రకాల వాపార లావాదేవీలు చేసుకుంటాం. ఆర్థికంగా ఎదిగి మా కుటుంబాలను పోషించుకుంటాం. జగనన్న తీసుకున్న నిర్ణయం మహిళా లోకానికి మేలు చేస్తుంది.

– వడిగుండ దేవి, డ్వాక్రా మహిళ, బుదిరెడ్లపాలెం, బుచ్చెయ్యపేట మండలం

పింఛన్ ఇంటికే పంపిస్తారంట



ప్రతి నెలా వలంటీరు ద్వారా ఎప్పటిలాగే ఇం టికే పింఛన్‌సొమ్ము పంపి స్తామని జగన్‌బాబు హామీ ఇచ్చారు. రూ.3 వేలకు పెంచుతామ న్నారు. చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా ఇంటి నుంచి పంచాయితీ కార్యాలయానికి నడిచి రాలేకపోతున్నాము. కాళ్లు సాగడం లేదు. ఈ నెల పింఛన్ తీసుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడ్డాను.

– గుడివాడ రమణ, పింఛన్‌దారుడు, కొత్తకోట, రావికమతం మండలం

అమ్మఒడి నగదు పెంపు హర్షనీయం



అమ్మఒడి డబ్బులు మాపిల్లల చదువులకు ఎంతగానో ఉప యోగపడుతున్నాయి. ఆ మొత్తాన్ని ఈ దఫా మేనిఫె స్టోలో రూ.17 వేలు చేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది. జగనన్నకు మా పిల్లల చదువుతున్న పాఠశాలలో 900 మంది విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు రుణపడి ఉంటాం. ఇప్ప టికే పుస్తకాలు, దుస్తులు, బూట్లు, బ్యాగులు, భోజనం తదితరవి ఇస్తున్నారు.

– కొశిరెడ్డి ప్రసాద్, విద్యార్థి తండ్రి, రావికమతం

చంద్రబాబుపై నమ్మకం లేదు



సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటిం చిన మేనిఫెస్టోలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిం చారు. రైతు భరోసా సాయం రూ 13,500 నుంచి రూ.16 వేలకు పెంచారంటే కచ్చితంగా ఇస్తాడు. జగ న్‌బాబుపై మాకు పూర్తిగా నమ్మకం ఉంది. చం ద్రబాబు గతంలో రైతు రుణాలు మాఫీ చేస్తానని ఎగ్గొట్టాడు. మాకు నమ్మకం లేదు.

– బోడ్డు దేముడుబాబు, రైతు మల్లంపాలెం, కె. కోటపాడు మండలం

అక్కచెల్లెమ్మలకు భరోసా



మహిళల పక్షపాతిగా జగనన్న మరోసారి నిరూపించు కున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వైఎ స్సార్ చేయూత కింద నాలుగు విడతల్లో రూ.75 వేలు ఇచ్చారు. తాజా మేనిఫెస్టోలో పథకాన్ని కొనసాగించడం గొప్ప విషయం. మాలాంటి నిరు పేద అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఎంతగానో దోహదపడుతుంది. మహిళలంతా ఆయనకు రుణపడి ఉంటాం.

– సూరెడ్డి దేముడమ్మ, మహిళ, కొత్తపెంట, దేవరాపల్లి మండలం

జగనన్న మహిళా పక్షపాతి



సీఎం జగనన్న మహిళా పక్షపాతి అని మరోసారి రుజువైంది. ఆయన చెప్పిందే చేస్తాడని ఇప్పటికే నిరూపించాడు. ఇక పైనా చేయగలిగిందే చెప్తాడని ఎన్నికల హామీపత్రంలో తేలింది. అమ్మఒడి, చేయూత, ఆసరా పథకాలను పెంపు చేయడం మహిళలకు సంతోషదాయకం. మళ్లీ జగనన్నే వస్తాడు.

– కోడి నాగమణి, లక్ష్మీపురం, చోడవరం మండలం

జగనన్న మాట ప్రకారం ఇచ్చారు



సీఎం జగన్ రైతు భరోసా ద్వారా గతంలో ఎన్నికల చెప్పి నట్లుగా మాట ప్రకారం ఏటా 13,500 చొప్పున ఐదేళ్ల పాటు 67,500 ఇచ్చారు. తాజాగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో ఏటా రూ.16 వేలు చొప్పున ఇస్తామని ప్రక టించడం ఆనందంగా ఉంది. పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన బాధలు తప్పుతాయి. రైతు భరోసా కేంద్రాలతో మా గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు దొరుకుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు అన్ని విధాలుగా ఆదు కుంటున్నారు.

– ఊట వెంకునాయుడు, రైతు, తెనుగుపూడి, దేవరాపల్లి

చిరు వ్యాపారులకు ప్రయోజనం



మేనిఫెస్టోలో ప్రకటించిన జగనన్న తోడు చిరు వ్యాపారులకు ఎంతో మేలు చేకూరుతుంది. గతంలో ఏటా రూ.10 వేలు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణం అందించేవారు. ఈ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. నేను కింతలిలో ఫ్యాన్సీ, కిరణా షాపుతో ఉపాధి పొందుతు న్నాను. దామరౌతు నాగరత్నం, కింతలి, మాడుగుల మండలం

ధర్మశ్రీ కుమార్తె స్వాతి విస్తృత ప్రచారం



రోలుగుంట: జగ్గంపేటలో వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మశ్రీ కుమార్తె స్వాతి



రావికమతం: గొల్లలపాలెంలో వేతనదారులను ఓట్లు అభ్యర్థిస్తున్న స్వాతి

రావికమతం/రోలుగుంట: ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ కుమార్తె స్వాతి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రావిక మతం మండలం మరుపాక పంచాయతీ శివారు గొల్లలపాలెంలో చెరువు పనులు చేస్తున్న వేతనదారు లతో మాట్లాడారు. అన్ని పథకాలు ఇంటింటికే ఇస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల ని, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ధర్మ శ్రీకి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. రోలుగుంట మండలం బీబీపట్నంలో చెరువు పనుల వద్ద కూలీల సమస్యలు తెలుసుకున్నారు. జె.నాయు డుపాలెం, జగ్గంపేట గ్రామాల్లో ప్రజలను కలిశారు. బీదబడుగు వారి కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సం క్షేమాల గురించి మాట్లాడి, వాటి మేలును వివరిం చారు. పార్టీ నాయకులు ముప్పల రామకృష్ణ, పం డూరి సత్తిబాబు, బగుడు వెంకటరమణ, ఉప సర్పం చ్ కాలింగ జోగినాయుడు పాల్గొన్నారు.

40 మంది గ్రామ వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



రాజీనామా లేఖలు సమర్పిస్తున్న గొంప గ్రామ వలంటీర్లు



రాజీనామా పత్రాలను కార్యదర్శికి అందిస్తున్న గుమ్మాళ్లపాడు గ్రామ వలంటీర్లు

రావికమతం: మండలంలోని గొంప, మరుపాక, గుమ్మాళ్లపాడు గ్రామ వలంటీర్లు 40 మంది శని వారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారి రాజీనామా లేఖలను ఎంపీడీవో భానోజీరావుకు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అం దజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ప్రవేశ పెట్టి ప్రజలకు స్వచ్ఛమైన సేవలంది స్తుంటే, తమపై అక్కసుతో చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ నిత్యం నిందిస్తుండటమే కాక తన అనుయాయుల ద్వారా కోర్టులో పిల్ వేసి ప్రజా సేవకు దూరం చేశారన్నారు. దీంతో తామంతా మూకుమ్మడి రాజీనామాలు చేసి ఇకపై ప్రత్యక్ష రాజ కీయాల్లో పాల్గొంటామన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి



రాజీనామా పత్రాలను కార్యదర్శికి అందిస్తున్న మరుపాక గ్రామ వలంటీర్లు

జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలి పించుకుంటామని ముక్తకంఠంతో తెలిపారు.

తారు రోడ్డు పనులు ప్రారంభం



ఆరిల్లోవ అటవీప్రాంతంలో తారు వేస్తున్న దృశ్యం

గొలుగొండ: నర్సీపట్నం–కృష్ణదేవిపేట ప్రధానరోడ్డు మార్గంలో ఉన్న ఆరిల్లోవ అటవీప్రాంతంలో నిర్మా ణం జరుగుతున్న రోడ్డుకు తారువేసే పనులు శనివా రం ప్రారంభం అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.6 కోట్లు నిధులు మం జూరు కాగా ఆరునెల ల క్రితం మొదటి దశ పనులు చేయడం జరి గింది. ఈ రోడ్డు నిర్మాణానికి తారు వేస్తున్నట్లు ఆర్అండ్‌బీ జేఈ ప్రసాద్ తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుండడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా 100 ఎళ్ల నాటి సమస్య ప్రస్తుతం నెర వేరడంతో ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీ యం చేసి ఎన్నో మంత్రి పదవులు పొందిన టీడీపీ నేత అయ్యన్న సైతం ఏమీ చేయలేక చేతులెత్తగా కేవలం ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజలకు ఎంతో అవసరం అయిన ఈ రోడ్డు నిర్మా ణానికి ఎంతో కృషి చేసి నిధులు మంజూరు, అటవీశాఖ అనుమతులు తీసుకువచ్చిన పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపు తున్నారు. మరో వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తున్నట్టు అధికారులు తెలుపుతున్నారు.

ఓటు అడిగే హక్కు టీడీపీకి లేదు

- గత పాలనలో ఒక్క హామీనైనా నెరవేర్చారా?
- కేపీ అగ్రహారంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం



కేపీ అగ్రహారం చెరువులో కూలీలతో నేలపై కూర్చొని సమస్యలు తెలుసుకుంటున్న విప్ ధర్మశ్రీ



కేపీ అగ్రహారంలో ఎన్నికల ప్రచార రథంపై నుంచి ప్రసంగిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: గత పాలనలో ఎన్నికల హామీ లను నెరవేర్చకుండా మోసం చేసిన టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదని వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. శనివారం కేపీ అగ్రహారంలో ఆయన మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామస్తులు ధర్మశ్రీకి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. సీఎం జగనన్న చేపట్టిన ఐదేళ్ల పాలన బాగుందా, 14 ఏళ్లు పాలించిన టీడీపీ పరిపాలన బాగుందా అని విప్ ధర్మశ్రీ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తమకు సంక్షేమ పథకాలు అందేవి కావని, వర్షాలు కురవక కరువు కాటకాలతో అవస్థలు పడేవారమని రైతులు, మహిళలు వాపోయారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అందడమే కాక వర్షాలు నమ్ముగా కురిసి పాడిపంటలు పండుతు న్నాయని తెలిపారు. తమ కుటుంబాలు బాగుం డాలంటే మరలా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రిగా రెండోసారి జగనన్నను గెలిపించుకుంటామని, మెజార్టీ సభ్యులు తెలప డంతో విప్ ధర్మశ్రీ సంతోషం వ్యక్తం చేశారు. వైఎ స్సార్ బలపరిచిన ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని విప్ ధర్మశ్రీ కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇప్పుడు వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను రద్దు చేస్తుందని విమర్శించారు. పేదలను పీడించడమే చంద్రబాబు ధ్యేయమని, వారి అనుయాయులకే సంక్షేమ పథకాల లబ్ధి కలిగిస్తాడని దుయ్యబ ట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో లేని హామీలను అమలు చేసిందన్నారు. అనంతరం వేతనదారులకు శీతలపానీయాలు పంపిణీ చేసి దాహార్తి తీర్చారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, వైస్ సర్పంచ్ ముసలినాయుడు, నాయ కులు రమణ, నూకరాజు, సోమునాయుడు, శం కర్, డి. తాతబాబు, అచ్చియ్యమ్మ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ దర్శనాలు లేవు

- అంతరాలయ దర్శనాలూ రద్దు
- చందనోత్సవం రోజు సామాన్య భక్తులకు ప్రాధాన్యం
- కలెక్టర్ మల్లికార్జున

సింహాచలం: మే 10న సింహగిరిపై జరిగే వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నట్టు కలెక్టర్ మల్లికార్జున చెప్పారు. ఆరోజు ఉదయం గంట మాత్రమే ఆచారం ప్రకారం దేవస్థానం ధర్మకర్తలు, దాతలు, జ్యుడీషియల్ వారికి అంతరాలయ దర్శన స్లాట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సింహగిరిపై శని వారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ రవిశం కర్, సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాస మూర్తితో కలిసి చందనోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మల్లికార్జున వివ రాలు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం తో చందనోత్సవం రోజు ప్రొటోకాల్ దర్శనాలు రద్దు చేశామన్నారు. గతేడాది ట్రాఫిక్ సంబంధించి వచ్చిన లోటు పాట్లపై సమీక్షించిన మీదట కొండది గువ పార్కింగ్ పాయింట్లు పెంచనున్నట్టు తెలి పారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడానికి ఈ సారి 40 పెద్ద బస్సులతో పాటు మరో 40 మినీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

పకడ్బందీగా పాస్‌లు, టికెట్ల జారీ

ఉద్యోగుల వెహికల్ పాస్‌లు లిమిటెడ్‌గా జారీ చేయ డంతో పాటు దర్శన టికెట్లు పకడ్బందీగా రూపొం దించనున్నట్టు తెలిపారు. టికెట్ రెండు దశల్లో చెక్ చేశాలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

భక్తులకు సౌకర్యాలు

క్యూలో ఉండే భక్తులు ఇబ్బంది పడకుండా 154 ప్రదేశాల్లో మంచినీరు అందించే ఏర్పాట్లు చేయ నున్నట్టు వెల్లడించారు. అలాగే సేవా సంస్థలు, దేవ స్థానం సహకారంతో పలు ప్రదేశాల్లో మజ్జిగ అందిస్తా మన్నారు. గతేడాది ఎగ్జిట్ మార్గం నుంచి కూడా పలువురు వచ్చారని ఫిర్యాదులు రావడంతో ఆ ప్రాంతాల్లో ఒక ఐపీఎస్ అధికారి, రెవెన్యూ అధికారిని, దేవస్థానం అధికారిని ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. దేవస్థానం ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సం స్థల వారికి రూ. 300 టికెట్ పెట్టి వారిని మధ్యాహ్నం 3 నుంచి 4గంటల లోపు రూ.1500 దర్శనం క్యూల్లో పంపించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 నుంచి 5గంటలకు విభిన్న ప్రతిభావంతులకు దర్శనం కల్పిస్తామన్నారు.

15 కిలో మీటర్ల మేర క్యూ లైన్లు

ఉచితదర్శనం క్యూతో పాటు రూ.300, రూ.1000, రూ.1500 టికెట్లు ఉంటాయన్నారు. మొత్తం 15కిలోమీటర్ల మేర క్యూలైన్లలో బారికేడింగ్, షామియనాలు వేయడం తో పాటు ప్రతీ చోటా సీసీ కెమెరాలు, పోలీస్ , దేవదాయశాఖ సిబ్బం దిని ఏర్పాటు చేయను న్నట్టు చెప్పారు.

టికెట్ల కుదింపు

గతసారి రూ.1000, రూ.1500 టికెట్లు పదివేల వరకు ఇచ్చామ ని, ఈ సారి 7వేలు మాత్రమే జారీ చేస్తామ న్నారు. ఈసారి చందనో త్సవంకి లక్ష మందికి పైగా భక్తులు వస్తారని అంచనాతో ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. మే 2 నుంచి 7వ తేదీ లోగా టికెట్ల విక్రయాలు ముగిసేలా నిర్ణయం తీసు కోవడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌తో పాటు కొన్ని బ్యాంకులు, దేవస్థానంలో టికెట్లు అందుబాటులో ఉం చుతామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీ సత్తిబాబు, నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, దేవ స్థానం ఇంజినీరింగ్ అధికారులుపాల్గొన్నారు.

97 మందికి వైద్య సేవలు



వైద్య పరీక్షలను చేస్తున్న వైద్యాధికారి సాయికిరణ్

కె.కోటపాడు: ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో భాగంగా శనివారం డి.అగ్రహారంలో వైద్య సేవలం దించారు. లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికిరణ్ 97 మందిని పరీక్షించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. గర్భిణులకు తనిఖీల తోపాటు ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. 26 మందికి బి.పి, సుగర్ పరీక్షలు చేశారు. హెల్త్ అసి స్టెంట్ పి.త్రినాథ్, ఎంఎల్‌హెచ్‌పీ మీనాక్షి తదిత రులు పాల్గొన్నారు.

మాడుగులలో పూరిల్లు దగ్ధం



మంటలు అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

మాడుగుల: స్థానిక నూకాలమ్మ కాలనీకి చెందిన పంటా మాధవి పూరిల్లు శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఈ ప్రమాదం లో నిత్యావసర సరుకులు, విలువైన సామగ్రి కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ అధికారి వి. రాజేశ్వరరావు, తన సిబ్బందితో సం ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

నేడు 13 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కె.కోటపాడు: మండలంలోని 13 గ్రామాల్లో వైఎ స్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యా లనాయుడు, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టను న్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. ఉదయం 7 గంటలకు లంకవానిపాలెం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారన్నారు. అక్కడ నుంచి పిండ్రంగి, కొత్తభూమి, శృంగవరం, మర్రివ లస, గొట్లాం, పాతవలస, సూదివలస, చంద్రయ్య పేట, కె.సంతపాలెం, కింతాడ, ఆర్లి, చింతపాలెం గ్రామాల్లో రాత్రి 8 గంటల వరకూ ప్రచారం సాగనుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.